హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు, ఉద్యోగులకు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపస్‌లోని నెహ్రూ విగ్రహం వద్ద బతుకమ్మలతో విద్యార్థినులు, ఉద్యోగులు ఆడిపాడారు. బతుకమ్మ వేడుకలను ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సైదానాయక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఆచార్యులు పర్యవేక్షించారు.

## జేఎన్‌టీయూహెచ్‌లో బతుకమ్మ వేడుకలు



బాలానగర్: జేఎన్‌టీయూహెచ్ సిబ్బంది, విద్యార్థులు క్యాంపస్‌లో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీసీ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పూల అలంకరణలతో పాటు ప్రాంగణం అంతా రంగు రంగుల ముగ్గులతో నిండిపోయింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. నరసింహా రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎల్. సైదా నాయక్, డా. కె. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించారు.



జేఎన్టీయూలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉద్యోగులు



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం
ఆలయం వద్ద బతుకమ్మ వేడుక

## వైభవంగా బతుకమ్మ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు, ఉద్యోగులకు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపస్‌లోని నెహ్రూ విగ్రహం వద్ద బతుకమ్మలతో విద్యార్థినులు, ఉద్యోగులు ఆడిపాడారు. బతుకమ్మ వేడుకలను ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్


**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..**

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజా వద్ద బుధవారం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు డివిజన్ బీఆర్ఎస్ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో మహిళలతో మహిళలు వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్రె



## కాంట్రాక్ట్ సహాయ అధ్యాపకుడికి అభినందన

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: స్టాన్‌ఫోర్డ్, ఎల్స్‌వీర్ సంస్థ విడుదల చేసిన ప్రపంచస్థాయి టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో చోటు సాధించిన జేఎన్‌టీయూ గణితం కాంట్రాక్ట్ సహాయ అధ్యాపకుడు డాక్టర్ శంకర్‌గౌడ్‌ను సంఘం సభ్యులు బుధవారం అభినందించారు. సంఘం ప్రతిని



# టెక్ వర్సిటీలో పూల పండుగ

## జేఎన్టీయూలో ఘనంగా బతుకమ్మ వేడుకలు... ఉత్సాహంగా పాల్గొన్న సిబ్బంది, విద్యార్థినులు

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : సాంకేతిక విద్యకు కేంద్రమైన జేఎన్టీయూ ప్రాంగణం తెలంగాణ సంస్కృతీ శోభతో వెల్లివిరిసింది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో భాగంగా, నాల్గవ రోజు ఉత్సవాలను విశ్వవిద్యాలయం సిబ్బంది, విద్యార్థులు గురువారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు.యూనివర్సిటీ క్యాంపస్లోని నెహ్రూ విగ్రహం వద్ద మహిళా సిబ్బంది, విద్యార్థినులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో సందడి చేశారు. బతుకమ్మ పాటలకు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుకలకు జేఎన్టీయూ వైస్-ఛాన్సలర్ టి. కిషన్ కుమార్ రెడ్డి హాజరై, ఉత్సాహంగా పాల్గొన్న వారందరినీ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.నరసింహారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎల్. సైదా నాయక్, కె.శ్రీనివాస్ రెడ్డిల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.



నమస్తే తెలంగాణ

# ప్రొ. శంకర్‌గౌడ్‌కు అభినందనలు



కేపీహెచ్‌బీ కాలనీ : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో గణిత విభాగంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శంకర్‌గౌడ్ ప్రపంచస్థాయి టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో చోటు సంపాదించాడు. బుధవారం శంకర్‌గౌడ్‌కు జేఎన్‌టీయూహెచ్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందించి.. శాలువాతో సన్మానించి అభినందించారు. కోట్లాది పరిశోధకుల్లో సైటేషన్లు ఆధారంగా ఎంపికైన శాస్త్రవేత్తల్లో ఒకరిగా నిలవడం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి.సురేశ్, ఎస్.శివారెడ్డి, పి.దశరథం, కె.శివకుమార్, బి.సిద్ధార్థ్, బి.కిషన్, అంజుమ్‌పాషా, టి.అక్షిత, పి.మోగారాజు ఉన్నారు.